ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 15, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

## కేంద్రమంత్రిని కలిసిన 26వ వార్డ్ కౌన్సిలర్ అమర్షలక్ష్మిరాజం



వేములవాడ,జూన్,14:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణం లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భారత దేశ చరిత్రలో భారత ప్రధానిగా పుష్కర కాలం పాటు హ్యాట్రిక్ ప్రధానిగా దేశాన్ని అన్నీ రంగాల్లో ముందుకు తీసుకెళ్లి చున్న నరేంద్ర మోదీ అభివృద్ధి ఫలాల బుక్స్ ను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బాలచందర్




# ప్రైవేట్ విద్యాసంస్థల నయా దందా

- చెప్పేది కొండంత... చేసేది గోరంత!
- విద్యాసంస్థల్లో కనిపించని ఆటస్థలం, లైబ్రరీ, ల్యాబ్‌లు
- బట్టీ చదువులపై శ్రద్ధ... క్రీడలపై అనాసక్తి

*కరీంనగర్‌బ్యూరో, జూన్ 14 (ప్రజాజ్యోతి) నగరంతోపాటు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మండలాల్లో ప్రైవేట్ విద్యా సంస్థల సంఖ్య ఏటా పెరుగుతోంది. నాణ్యమైన విద్య పేరుతో కొత్త కొత్త పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐఐటీ-నీట్ అకాడమీలు పుట్టుకొస్తున్నాయి. అయితే వీటిలో కొన్ని సంస్థలు విద్యాప్రమాణాలు, భద్రతా నిబంధనలు, మౌలిక వసతులను పక్కనబెట్టి కేవలం వ్యాపార ధోరణితో ముందుకు సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు కంటే అడ్మిషన్లు, ఫీజుల వసూళ్లపైనే దృష్టి పెడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.*

వివరాల8లో..



## వేములవాడ - సిరికొండ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన

వేములవాడ,జూన్,14:ప్రజాజ్యోతి. వేములవాడ నియోజకవర్గం పరిధిలోని బొల్లారం గ్రామంలో, వేములవాడ--సిరికొండ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన రూ.23 కోట్ల వ్యయంతో బొల్లారం నుండి సిరికొండ వరకు చేపట్టనున్న ఈ రహదారి విస్తరణ పనులకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.భిన్న ధ్రువాలైన కేంద్ర మంత్రి బండి



## పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి అనువైన స్థలాలపై సమగ్ర నివేదిక ఇవ్వండి

-అధికారులకు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఆదేశం

-నూతన పోలీస్ స్టేషన్లో ఏర్పాటుకు స్థల పరిశీలన



# ప్రాణదానమే మహాదానం

## – ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా భారీ రక్తదాన శిబిరం



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 14 ప్రజా జ్యోతి;** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆదివారం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని బ్లడ్ బ్యాంక్‌లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ స్వచ్ఛంద సంస్థలకు చెందిన రక్తదాతలు, యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా 100 సార్లు రక్తదానం చేసిన ప్రముఖ రక్తదాత సముద్రాల రాజ్‌కుమార్ గౌడ్ తన 103వ రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. అలాగే మెగా బ్లడ్ డోనర్ కొడపత్రి శ్రావణ్ 56వ సారి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన, 45 కిలోల కంటే ఎక్కువ బరువు కలిగి ఆరోగ్యంగా ఉన్న ప్రతి యువతి, యువకుడు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తాము ఇచ్చే రక్తం మరొకరికి ప్రాణదానంగా మారుతుందని, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు. అన్ని దానాలు ఏదో ఒక రూపంలో డబ్బుతో ముడిపడి ఉంటాయని, కానీ రక్తదానం మాత్రం పూర్తిగా మంచి మనసుతో చేసే గొప్ప దానమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) ప్రమోద్ కుమార్ పాల్గొని రక్తదాతలను అభినందించారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానుపాటి శ్రీకాంత్, బెజ్జంకి నరేష్, పెరుక నీరజ్, బండి శ్రీకాంత్, బత్తిని అనిల్, కొడపత్రి శ్రావణ్, మణికంఠతో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాతలు పాల్గొన్నారు. "రక్తదానం చేయండి... ప్రాణాలను కాపాడండి" అనే సందేశంతో శిబిరం విజయవంతంగా ముగిసింది.

# పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి అనువైన స్థలాలపై సమగ్ర నివేదిక ఇవ్వండి

## –అధికారులకు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఆదేశం

## –నూతన పోలీస్ స్టేషన్లో ఏర్పాటుకు స్థల పరిశీలన



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్-14 ప్రజా జ్యోతి;** ల్లాలో నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదించిన స్థలాలను ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావులి ఆదివారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి ఎలిగేడు మండలంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్‌కు ప్రతిపాదించిన స్థలాన్ని, పెద్దకల్వల లోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ లోని మహిళా పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేయనున్న నూతన పోలీస్ స్టేషన్ స్థలాన్ని, పెద్దపల్లి లోని బంధంపల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న రూరల్ పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన భద్రతా సేవలు అందించేందుకు నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు అవసరమని తెలిపారు. పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి సంబంధించి అనువైన స్థలాల ఎంపికపై సమగ్ర నివేదికను సోమవారం సాయంత్రం లోపు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతన పోలీస్ స్టేషన్ల ఏర్పాటు ద్వారా ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువవుతాయని, శాంతిభద్రతల పరిరక్షణలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, పోలీస్ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వర్షాకాలంలో విద్యుత్ భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

## -: ఎస్ఈ గంగాధర్

**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 14 ప్రజా జ్యోతి;** వర్షాకాలంలో భారీ వర్షాలు, ఈదురు గాలులు, ఉరుములు-మెరుపుల కారణంగా విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ వి. గంగాధర్ సూచించారు. తెగిపోయిన విద్యుత్ తీగలు, ఒరిగిన స్తంభాలు లేదా ప్రమాదకర స్థితిలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు లేదా టోల్‌ఫ్రీ నంబర్ 1912కు సమాచారం అందించాలని కోరారు. తడిసిన విద్యుత్ స్తంభాలు, స్విచ్ బోర్డులు, వేలాడుతున్న తీగలను తాకరాదని హెచ్చరించారు. రైతులు వ్యవసాయ మోటార్లు, పంపుసెట్లు సరైన ఎర్తింగ్‌తో ఉండేలా చూసుకోవాలని, విద్యుత్ మరమ్మత్తులు అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్ల ద్వారానే చేయించుకోవాలని సూచించారు. నాసిరకం వైరింగ్, నాణ్యతలేని పరికరాలు, ఎర్తింగ్ లేకపోవడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కరెంట్ షాక్ తగిలిన వ్యక్తిని నేరుగా తాకకుండా కర్ర లేదా ప్లాస్టిక్ వస్తువుతో వేరు చేయాలని, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు మార్చడం, కాలిన తీగలను స్వయంగా సరిచేయడం చేయరాదన్నారు. అలాగే కరెంట్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. విద్యుత్ సేవల కోసం 1912తో పాటు వాట్సాప్ చాట్‌బాట్ 8712481489ను వినియోగించుకోవచ్చని తెలిపారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సబ్‌డివిజన్ స్థాయిలో ప్రత్యేక ఎమర్జెన్సీ రీస్టోరేషన్ టీమ్ వాహనాలను సిద్ధంగా ఉంచి, జీపీఎస్ సాయంతో సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని ఎస్ఈ గంగాధర్ వెల్లడించారు.

# చెత్తను వదిలి చేతులు కలుపు

## మొలంగూర్ లో స్వచ్ఛత సేవ స్వచ్ఛభారత్



శంకరపట్నం: జూన్ 14 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ భాగంగా హైస్కూల్లో గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి స్ఫూర్తితో మనబడి మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా, మొలంగూర్ గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలలో ఈరోజు స్వచ్ఛ పాఠశాల -- స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కేంద్రమంత్రి బండి సంజయ్ గ గారి పిలుపు మేరకు పాఠశాల ఆవరణతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం జరిగింది. పరిశుభ్రమైన పాఠశాలలు, ఆరోగ్యవంతమైన విద్యార్థుల నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు దండు కొమురయ్య బోడ తిరుపతిరెడ్డి దాసరపు రాజేందర్ పొద్దుటూరి వెంకటరెడ్డి తుమ్మరాజు పాల్గొన్నారు.

# డాగ్ స్క్వాడ్ తో వివిధ షాపులను తనిఖీ చేసిన ఎస్సై శ్రీకాంత్



**గంభీరావుపేట జూన్ 14 ( ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలో డాగ్ స్క్వాడ్ తో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఆదివారం రోజున పోలీస్ సిబ్బందితో కలిసి పలు పాన్ షాపులు మరియు కిరాణా షాపుల్లో విస్తృతంగా డాగ్ స్క్వాడ్ తో అన్ని షాపులు మరియు, కేజీ టు పీజీ, హోటల్ లు, ఆర్టీసీ బస్టాండ్ ఏరియా, మండల కేంద్రంలోని పరిసరాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు గుర్తించడానికి ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ తో , మాదకద్రవ్యాలను అరికట్టడానికి తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు వాడినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఎస్ శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ డాగ్స్ కు మత్తుపదార్థాల వాసన పసిగట్టి వాటిని సులభంగా గుర్తించే గుణం ఉంటుందని, ఈ కారణంగానే జాగిలాలను తనిఖీల్లో ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల సరఫరా చేసే వారితో పాటు, వినియోగించి వారిపై కూడా కేసులు నమోదు చేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ సిబ్బందితోపాటు గంభీరావుపేట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'బాయిబాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### –టీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ సలేంద్ర కొమరయ్య యాదవ్ పిలుపు




**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 14 ప్రజా జ్యోతి;** తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో 'బాయిబాట' కార్యక్రమంలో భాగంగా ఈనెల 17, 19తేదీల్లో జిల్లాలో కల్వకుంట్ల కవిత పర్యటించన ఎన్నారని, అట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పెద్దపల్లి జిల్లా ఇంఛార్జీ సంలేద్ర కొమరయ్య యాదవ్ పిలుపునిచ్చారు. అదివారం జిల్లాకేంద్రంలోని ప్రెస్క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ... సింగరేణి కార్మికులతో మమేకమయ్యేందుకు సింగరేణి భూగర్భ, ఓపెన్‌కాస్ట్ గనుల వద్దకు వెళ్లి కార్మికులతో కవిత నేరుగా సమావేశమై వారి సమస్య లను తెలుసుకుంటారని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 17న గోదవరిఖనిలో పర్యటిస్తారని తెలిపారు. అనంతరం 18న కరీంనగర్‌లో పర్యటించినంతరం, 19న తిరిగి మంథని, పెద్దపల్లి, ధూళికట్ట తదితర ప్రాంతాల్లో పర్యటిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో జెండా పండుగలను నిర్వహిస్తామన్నారు. పార్టీ ప్రకటించిన 'పాంచజన్యం'లో ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరి స్తూ, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. పెద్దఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్ని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రపరిశీలకులు పడాల మనోజ్‌గౌడ్, హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎల్ వెంకటి, మంథని నియోజకవర్గ ఇంఛార్జీ బొల్లం బుఎ సేష్, నాయకులు బొంకురి సుభాష్, కల్వల తిరుపతి, సీహెచ్ హను మాండ్లు, వి వంశీ, నాగరాజు, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ ఆర్థిక సహాయం



**మల్యాల, జూన్14, ప్రజా జ్యోతి :** గత కొన్ని రోజుల క్రితం దుబాయ్ లో జరిగిన రోడ్డు ప్రమాద బాధితులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం పరామర్శించారు. తక్కళ్ళపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి తిరుపతి గౌడ్ పార్థివదేహం సోమవారం సాయంత్రం వరకు స్వగ్రామానికి చేరనుండగా ఆదివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ 20వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముత్యంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ సయ్యద్ దుబాయ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి రషీద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన కుటుంబాన్ని పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన అందించారు. బాధితుల ఆర్థిక పరిస్థితిని ప్రభుత్వానికి విన్నవించి ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# 11 ఏళ్లుగా సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్న ప్రేరణ స్వచ్ఛంద సంస్థ




**ముస్తాబాద్, జూన్14(ప్రజా జ్యోతి):** గూడెం గ్రామంలో ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఆదివారం రోజు గ్రామంలోని మూలమలుపు వద్ద "అతివేగం ప్రమాదకరం" అనే హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శంకరయ్య, ఉపసర్పంచ్ నవీన్, మాజీ ఎంపీటీసీలు శ్రీధర్, ఎల్లా గౌడ్, గంగ మద్రి శోభన్ బాబు, మోహన్, వెంకట్, రంజిత్, వెంకట్రాజ్యం, దండు దేవయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రేరణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గూడెం గ్రామంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్‌చార్జి కేకే మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు మేడ్ సురేష్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా గ్రామాభివృద్ధి, విద్య, సామాజిక సేవ, పర్యావరణ పరిరక్షణ, పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్థ చేపట్టిన ముఖ్య కార్యక్రమాలు: ప్రాథమిక పాఠశాలకు 100 ప్లేట్ల పంపిణీ బస్టాండ్ వద్ద సిమెంట్ కుర్చీల ఏర్పాటు చలివేంద్రాల నిర్వహణ నిరుపేదలు, భర్త లేని మహిళలకు వస్త్రాల పంపిణీ జంతువులకు నీటి కుండీల ఏర్పాటు ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా 100 మందికి ఆహార పంపిణీ ఆసుపత్రుల్లో రోగులకు పండ్ల పంపిణీ అంబేద్కర్ జయంతి సందర్భంగా వస్త్రాల పంపిణీ నిరుపేద కుటుంబాలకు పలుమార్లు బియ్యం పంపిణీ ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం కరోనా సమయంలో 1000 మాస్కులు, ఆహార ప్యాకెట్ల పంపిణీ గురుకుల పాఠశాల విద్యార్థులకు 500 పెన్నుల పంపిణీ పరీక్షల సమయంలో విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందజేత గూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు 30 ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీల పంపిణీ హరితహారం కార్యక్రమంలో భాగంగా 100 మొక్కల నాటడం అనాథలు, వృద్ధులకు భోజన సదుపాయం యువతకు వాలీబాల్ కిట్ల పంపిణీ ప్రత్యేక సందర్భాల్లో నిరుపేదలకు బియ్యం బ్యాగుల పంపిణీ వేసవిలో జంతువులకు నీటి సదుపాయాలు కల్పించడంఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని సంస్థ సభ్యులు తెలిపారు. సేవే లక్ష్యంగా 11 ఏళ్లుగా ప్రేరణ స్వచ్ఛంద సంస్థ సేవలు







# మొక్కలు నాటండి భవిష్యత్ తరాలకు పచ్చని కానుక ఇవ్వండి



### –చల్మెడ లక్ష్మీ నరసింహారావు

**మేడిపల్లి, జూన్ 14 ప్రజా జ్యోతి** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. ఆదివారం మేడిపల్లి మండలం కట్లకుంట్ల గ్రామంలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా దాదాపు 200 మొక్కలను ఆయన చేతుల మీదుగా బిఆర్ఎస్ యూత్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత కూడా చేపట్టి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులు గోపి, కమల్ గౌడ్ ను ఆయన అభినందించారు. వారి వెంటబిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మహిళ నాయకురాలు పావని గౌడ్ మాట్లాడుతూ ధర్మాన్ని ఏ విధంగా కపాడిన వారు గొప్ప వాళ్ళు అవుతారో మొక్కలను కూడా నాటి వాటిని రక్షించిన వారు కూడా గొప్పవాళ్ళు అవుతారని ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సుమలత –రంజిత్, అజిత్ రావు, మకిలి దాసు, గంగారెడ్డి, మేడిపల్లి ఫ్యాక్స్ చైర్మన్ మిట్టపల్లి రమేష్ రెడ్డి, నాయకులు పన్నాల రాజేశ్వర్ రెడ్డి, ఆదిరెడ్డి, అదే లక్ష్మి రాజ్యం, బన్న రాజేందర్, కో–ఆప్షన్ సభ్యులు హైమద్, మహిళా నాయకులు స్రవంతి, ఉమ్మడి మేడిపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి నిదర్శనం

- కొండగట్టు అంజన్న దర్శనం
- అంజన్నను దర్శించుకున్న ఏలూరు మేయర్ భర్త ముజ్బార్ రహమాన్

**మల్యాల, జూన్ 14, ప్రజా జ్యోతి:** ఇస్లాం మతస్థుడి కొండగట్టు అంజన్న దర్శనం మత సామరస్యానికి నిదర్శనంగా నిలిచింది. జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ భర్త ముజ్బర్ రెహమాన్ (ఏలూరు పెద్దబాబు) ఆదివారం దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అయినా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఇస్లాం



మతస్థుడిగా ఉండటం స్వామి వారిని దర్శించుకోవడం తమకు ఎంత సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇలాంటి సందర్భాలు సమాజానికి స్ఫూర్తిదాయకామని అంజన్న భక్తులు అభిప్రాయపడ్డారు.

# పంచ పరివర్తన ద్వారానే హిందూ సమాజ పరివర్తన...

- కరీనగర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జీ...

**రాయికల్, జూన్ 14 (ప్రజా జ్యోతి)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సద్భావన కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం రాయికల్ మండల కేంద్రంలోని గుడికోట ఆవరణలో గల ఫంక్షన్ హాల్‌లో అన్ని కులాల మండల స్థాయి నాయకుల సద్భావన సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికల్, మేడిపెల్లి, భీమారం, కోరుట్ల మండలాలకు చెందిన వివిధ కుల సంఘాల పెద్దలు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా కరీనగర్ విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ సామల కిరణ్ జీ మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలు, పర్యావరణ పరిరక్షణ, పంచ పరివర్తన్ విస్తృతంగా చర్చించారు. కుటుంబ ప్రభోధన్ లో భాగంగా కుటుంబ వ్యవస్థ బలోపేతం, వారానికి ఒకసారి కుటుంబంతో కలిసి దేవాలయ దర్శనం, కలిసి భోజనం, భజనలు, తీర్థయాత్రలు చేయడం. పిల్లలకు రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు చెప్పడం, ఇంట్లో మాతృభాషలో మాట్లాడడం, పర్యావరణ పరిరక్షణలో లో భాగంగా చెట్లు పెంచడం, విద్యుత్-నీరు పొదుపు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ, పరిసరాల పరిశుభ్రత, సామాజిక సమరసతలో భాగంగా కుల, మత భేదాలు లేకుండా అందరం ఒకటిగా జీవించాలి అనే సందేశం, “మనమంతా హిందువులం -- మనమంతా బంధువులం”, గడపలోపలే కులం, గడప దాటితే హిందువులం అనే భావనను బలపరిచాలన్నారు. స్వదేశీ ఆచరణలో భాగంగా స్వదేశీ వస్తువుల వినియోగం, భారతీయ భాషల ప్రోత్సాహం, సనాతన సంప్రదాయాల పాటింపు. పౌర నియమాలలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, క్యూ విధానం అనుసరించడం, పర్యాటక ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచడం, దేశభక్తి భావన పెంపొందించుకోవడం. ఈ సదస్సులో మాట్లాడిన ప్రముఖులు వ్యక్తి మార్పు ద్వారానే సమాజ



మార్పు సాధ్యమని, పంచ పరివర్తన్ ద్వారా హిందూ సమాజం బలోపేతం అవుతుందని తెలిపారు. వ్యక్తి నిర్మాణం, ధర్మ పరిరక్షణే సంఘం ధ్యేయమని చెప్పారు. సంఘం నిత్యశాఖల ద్వారా దేశభక్తి, సేవాభావం కలిగిన వ్యక్తులను తీర్చిదిద్దుతుందని వివరించారు. సమాజంలో ఐక్యతతో పాటు సనాతన ధర్మ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజంలో విలువల పరిరక్షణ, పర్యావరణ చైతన్యం, సామాజిక ఐక్యతకు కొత్త దిశ చూపినట్లుగా ఉంటుందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్స్ కల్లెడ ధర్మపురి, కూనారపు భూమేష్, ఖండ కార్యవాహ్ వేల్పుల స్వామి యాదవ్, కార్యక్రమ సంయోజక్ తోపారపు రవీందర్, సహసంయోజక్ ఎద్దండి ముత్యంపు రాజు, ఖండ సహకార్యవాహ్ మెండె అంజయ్య, జిల్లా సహకార్యవాహ్ కొంగరి సాయికృష్ణ, రాయికల్ నగర కార్యవాహ్ చెంగళి మహేష్, గన్నవరం గంగాధర్, తురగ రాజారెడ్డి, బొమ్మకంటి రాంగోపాల్, కాయితి గంగాధర్, బొంగోని భూమాగౌడ్, ఇటిక్యాల విడిసి చైర్మన్ అనుపురం లింబాద్రిగౌడ్, కురిసెంగ వేణు, సామల్ల సతీష్, దాసరి గంగాధర్, కాస శంకరచారీ, రామరాజు, చెంగళి గంగాధర్, జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్, ఏనుగు ముత్యం రెడ్డి, సాయిరాజ్ గౌడ్, వాకిటి గంగారెడ్డి, తిరుపతి నాయక్, వివిధ కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ - సిరికొండ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన

**వేములవాడ, జూన్, 14: ప్రజాజ్యోతి.** వేములవాడ నియోజకవర్గం పరిధిలోని బొల్లారం గ్రామంలో, వేములవాడ--సిరికొండ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన రూ. 23 కోట్ల వ్యయంతో బొల్లారం నుండి సిరికొండ వరకు చేపట్టనున్న ఈ రహదారి విస్తరణ పనులకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. భిన్న ధ్రువాలైన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బిజెపి కాంగ్రెస్ ఒకే వేదికపై కలవడం స్థానికంగా చర్చనీయంగా మారింది. ఇట్టి కార్యక్రమంలో ఇరువురు నేతలు ఒకే వేదికపై కలవడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఒకే గాజామాలతో ఇద్దరిని సత్కరించారు. ఈ అభివృద్ధి పనులతో ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మెరుగుపడి ప్రజలకు మరింత సౌలభ్యం కలగనుందని, తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



## వైభవంగా పెద్దమ్మ తల్లికి బోనాలు,



**ఎండపల్లి, జూన్ 14, ప్రజా జ్యోతి** మండలంలోని గుల్లకోట గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా ముదిరాజ్ కులాస్తులు పెద్దమ్మతల్లి కి డప్పు చప్పుల నడుమ పుర వీధుల గుండా ఆదివారం సాయంత్రం ఆలయానికి చేరుకుని అమ్మవారికి భక్తులు మొక్కులు సమర్పించారు, దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు,

## కేంద్రమంత్రి ని కలిసిన 26వ వార్డ్ కౌన్సిలర్ అమర్శ లక్ష్మి రాజం



**వేములవాడ, జూన్, 14: ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భారత దేశ చరిత్ర లో భారత ప్రధాని గా పుష్కర కాలం పాటు హ్యాట్రిక్ ప్రధానిగా దేశాన్ని అన్నీ రంగాల్లో ముందుకు తీసుకెళ్లి చున్న నరేంద్ర మోదీ అభివృద్ధి ఫలాల బుక్స్ ను రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బాలచందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డ్ బిజెపి కౌన్సిలర్ మామిండ్ల అమర్శ లక్ష్మీరాజ్యం రాజన్నసిరిసిల్ల జిల్లా అధికార ప్రతినిధి చెన్నమనేని వికాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డవేని గోపి, ప్రతాప రామకృష్ణ అన్న రాపెల్లి శ్రీధర్ పాల్గొన్నారు. అలాగే 26వ వార్డు బిజెపి కార్య కర్తలు పాల్గొనడం జరిగింది

## నేతాజీ యూత్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



**తిమ్మాపూర్, జూన్ 14 ( ప్రజా జ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ గ్రామంలో ఆది వారం నేతాజీ యూత్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. యూత్ క్లబ్ అధ్యక్షుడిగా అడిచెర్ల మహేందర్, ఉపాధ్యక్షునిగా విభాల అజయ్, కోశాధికారిగా వడ్లకొండ హరీష్, ప్రధాన కార్యదర్శిగా నేదునూరి హరీష్, సహాయ కార్యదర్శిలుగా ఈగ సాయికుమార్, వెల్డి అనిరుద్, ప్రచార కార్య దర్శిలుగా పంతంగి నికేత్ అడిచెర్ల అంజిబాబు ఇట్టి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## – 1990 – 91 బ్యాచ్....



. ఎల్లారెడ్డిపేట జూన్ 14 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వపాఠశాలలో 10వ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు 35 సంవత్సరాల అనంతరం పాఠశాల వడిలో చేరి గతం నేటి అనుభవాలను చేదు జ్ఞాపకాలను ఆనందోత్సవాల మధ్య జంపుకున్నారు .ఆనాటి గురువులను స్మరించుకొని పాత జ్ఞాపకాలన్నీ ఎవరు గుర్తుకు తెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో దాదాపు 45 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వరద వెల్లి స్వామి గౌడ్, శ్రీడాక్టర్ శ్రీనివాస్ ,ధర్మ గౌడ్ ,గాజుల సంతోష్ ,జొన్నల శేఖర్ గుప్తా ,గంట దేవయ్య, వర్జిన్ రంగంపేట రాజు ,శ్రీనివాస్ ,బాలశిఖ సంతోష్, పెంటన్ కిషన్ ,మాలో శ్రీరాం బాబు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీత సుంచు మల్లేశంకు ఘన సన్మానం



**ధర్మారం,జూన్14 (ప్రజా జ్యోతి ):** ధర్మారం మండల కేంద్రానికి చెందిన సామాజిక నాయకుడు, పాత్రికేయుడు సుంచు మల్లేశం ఇటీవల ప్రతిష్ఠాత్మక జాతీయ అంబేడ్కర్ అవార్డు అందుకోవడంతో ఆయనకు ఆదివారం ఘన సన్మానం నిర్వహించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మెరుగు చందర్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో సుంచు మల్లేశంను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, సామాజిక సేవా రంగంలో మరియు పాత్రికేయ రంగంలో సుంచు మల్లేశం అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. జాతీయ స్థాయిలో అంబేడ్కర్ అవార్డు అందుకోవడం ధర్మారం మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దపల్లి రాజన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, కార్మిక జిల్లా అధ్యక్షుడు సుద్దాల రమేష్ గౌడ్, జిల్లా నాయకుడు మెరుగు సతీష్ గౌడ్, ధర్మారం మండల అధ్యక్షుడు కాల్వ రమేష్, ఉపాధ్యక్షుడు నిర్భట్ల నరేష్ బాబు, సంకరి తిరుపతి, యూత్ మండల అధ్యక్షుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# బాల్యమిత్రుడి కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం



**జమ్మికుంట, జూన్14 (ప్రజాజ్యోతి ):** జమ్మికుంట కి చెందిన గుండా సురేందర్ ఇటీవల గు ండెపోటు, వడదెబ్బ కారణంగా మృతి చెందగా తమ బాల్యమిత్రుడు కుటుంబానికి జమ్మికుంట జెడ్పీ ఉన్నత పాఠ శాల 1983-84 పదో తరగతి బ్యాచ్ మిత్రులు అండగా నిలి చారు. సురేందర్ కుటుంబానికి తమ వంతు చేయూతగా రూ. 1 లక్షల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. మృతుడు గుండా సురేందర్ కుమార్తె పేరిట ఈ మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా జమ చేసి తమ స్నే హబంధాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా లక్ష రూపాయల చెక్కును అందజేసిన బాల్యమిత్రుల సేవాసమితి సభ్యులు మంద వెంకట్ రె డ్డి, కనుమల్ల గణపతి, ఆర్. సంపత్ కుమార్, పెంచలయ్య, కొక్కుల రాజేందర్, డి. రాజేందర్, సాంబయ్య, సమ్మయ్య, గుడిమల్ల బలరాం, ఎ. సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

## – సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి




**కరీంనగర్ కలెక్టరేట్, జూన్14 (ప్రజాజ్యోతి )** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు, వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న నేటికీ హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆరోపించారు. ఆదివారం రోజున జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అనేక డిక్లరేషన్లు ప్రకటించి వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరి విడనాడాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరానికి 15000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత 12000 మాత్రమే ఇస్తామని అది కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు దఫాలుగా రైతులకు రైతు భరోసా నిధులు ఎగ్గొట్టారని, గత రబీ సీజన్ పెట్టుబడి సాయం రైతు భరోసా నిధులు నేటికీ పూర్తిస్థాయిలో రైతుల అకౌంట్లో వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏప్రిల్ నెలలో ఎకరానికి 6000 రైతుల అకౌంట్లో వేసి చేతులు దులుపుకున్నారన్నారు. మే మాసంలో పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రకటించి ఆచరణలో విఫలమయారన్నారు. కౌలు భరోసా, కూలి భరోసా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. టిఆర్ఎస్ హాయంలో రెండు పంటలకు కాదు మూడు పంటలకు పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్ చేసిన ముఖ్యమంత్రి నేడు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రతి సంవత్సరం జూన్ మాసంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవ కాశాలు కల్పిస్తామని యువకులను మోసం చేశారన్నారు. జాబ్ క్యాలెండర్ అడ్రస్ ఎక్కడ అని ప్రశ్నించారు. పెళ్లయిన ప్రతి ఆడబిడ్డకుకళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలు, తులం బంగారం ఇస్తామని వాగ్దానం చేసి తులం బంగారం ఇవ్వకుండా ఆడబిడ్డలను మోసం చేశారన్నారు. ప్రతి మహిళకు నెలకు 2500 అకౌంట్ లో జమ చేస్తామని హామీ ఇచ్చి తుంగలోతొక్కారన్నారు. కళాశాలకు వెళ్లే బాలికలకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు కార్మికులకు కనీస వేతన చట్టం అమలు అమలు కావడం లేదన్నారు. నెలకు 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు విడుదల చేయడం లేదన్నారు. అర్హులైన జర్నలిస్ట్ లకు నివేశన స్థలాలు ఇచ్చి, ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను నీటి మీది రాతలుగా భావిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేసేంతవరకు ఎక్కడికక్కడ నిలదీస్తామన్నారు. రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి ఎన్నికల హామీలు అమలు అయ్యేంతవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సంపత్, ఎడ్ల రమేష్, డి నరేష్, కొప్పుల శంకర్, జిల్లా నాయకులు గజ్జల శ్రీకాంత్, ఖంపెల్లి అరవింద్, పుల్లెల మల్లయ్య, పున్నం రవి, గుండేటి వాసుదేవ్, సిహెచ్ రాములు, చక్రపాణి, అ-రవింద్, రాజ్ కుమార్, శివవడ్లూరి కిషోర్, రాజకుమారి, శ్రీరాముల నారాయణ, పిల్లి రవి, గడ్డంశోభన్, సాయికుమార్, వినయ్, భోగేష్, ఆకాష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఇంటి పన్నుల భారంతో పాటు చెత్త పన్నులా?

## – ఇంటింటికి రు.50 –

## దుకాణాలకు రు.150

## – చెత్త పన్ను పై కార్యాచరణ సమితి సభ్యుల సమావేశం





**చొప్పదండి, జూన్ 14 (ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణంలో ఆదివారం ఐక్య కార్యాచరణ సమితి సభ్యుల సమావేశం స్థానిక రెడ్డి పంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.కా.స సభ్యులు మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయితీగా ఉన్న చొప్పదండిని మున్సిపాలిటీ చేసి అధిక పన్నుల భారం మోపి, పన్నులు కట్టలేని పరిస్థితులల్లో ఉన్న ప్రజలకు కొత్తగా చెత్త పన్ను పేరున ఇంటింటికి 50 రూపాయలు, దుకాణలకు 150 రూపాయలు వసూలు చేయాలని ఒక ప్రయివేట్ ఏజెన్సీకి కాంట్రాక్ట్ ఇవ్వడం సరికాదని అన్నారు. ఇది ప్రజల పై అదనపు భారం వేయడమే తప్ప మరొకటి లేదని వారు అన్నారు. జిల్లా కేంద్రం అయినా కరీంనగర్ లో లేనివిధంగా చొప్పదండిలో టాక్స్ లు విధించి అదనపు భారం వేస్తున్నారని, కూత వేటులో ఉన్న కొత్తపెల్లి, సుల్తానాబాద్ లో ఎలా ఉందొ చూడాలని అన్నారు. కొత్తగా చొప్పదండి లో ఇంటింటికి చెత్త 50రూ. దుకాణాలు, హోటల్లు, వాణిజ్య సముదాయాలకు 150రూ.లు వసూలు చేయాలని మున్సిపల్ అధికారులు, పాలకవర్గం తీర్మాణం చేయడం విడ్డురంగా ఉందని వారు వాపోయారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా, ప్రజలకు సంబంధం లేకుండా ఇలా నిర్ణయాలు తీసుకోవడం ప్రజల నడ్డి విరిచే ధోరణిలా ఉందన్నారు. పన్నులు వసూలు చేయడం మీద ఉన్న ద్రుష్టి, ప్రజా సమస్యలు తీర్చడంలో లేదా అని వారు ప్రశ్నించారు. తక్షణమే పట్టణ సమస్యలు పరిష్కరించి ఇలాంటి నిర్ణయాలు ప్రజావేదిక ద్వారా తెలియజేయాలని లేని యెడల ఐ.కా.స ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐ. కా. స నాయకులు గుర్రం ఇంద్రాసెనా రెడ్డి, ఎన్నం మునిందర్, కొమ్ముల రమణ రెడ్డి, కొక్కుల రామ్మోహన్, గుర్రం మల్లా రెడ్డి, చెల్లిపెల్లి కిషన్, గుర్రం రవీందర్ రెడ్డి, మారంపెల్లి నాగభూషణం, మోలుమూరి రాజేషం, తిక్క శివశకంకర్, ఈశ్వర్, చిలుకూనూరి మహేష్, శ్రీనివాస్ రెడ్డి, కోటగిరి ప్రశాంత్, గుండ విరారెడ్డి, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం

## –లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## –ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి

**కోనరావుపేట, జూన్.14(ప్రజాజ్యోతి )**కోర్టు కేసుల పరిష్కారానికి రాజీమార్గమే ఉత్తమ మార్గమని, ప్రజలు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కొనరావుపేట ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి, అన్నారు, ఆదివారం పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ ఈనెల 20న లోకాదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తమ వివాదాలను త్వరితగతిన పరిష్కరించుకోవాలని లోక్ అదాలత్ ద్వారా తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో పరస్పర అంగీకారంతో కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ



అవకాశాన్ని వినియోగించుకుని న్యాయపరమైన సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందాలని ఆయన అన్నారు.

# జర్నలిస్ట్ యాదగిరి కి నంది అవార్డు ప్రధానం...



**జమ్మికుంట, జూన్14( ప్రజాజ్యోతి):** జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బొనగాని యాదగిరి తెలుగు వెలుగు జాతీయ పురస్కారశీ, ప్రతిష్టాత్మకమైన నంది అవార్డును అందుకున్నారు. పత్రిక, సామాజిక సేవా రంగంలో చేసిన కృషికి, సేవలకు గుర్తింపుగా తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం 2026 సంవత్సరంలో భాగంగా తెలుగు వెలుగు జాతీయ పురస్కారశీ నంది అవార్డును శనివారం హన్మకొండ లోని టీఎన్జీవో భవన్ లో విశ్వ కళావిరాట్ బ్రహ్మశ్రీ వంగాల శాంతి కృష్ణ ఆచార్య, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మశ్రీ అడ్లూరు వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహకులు కాసుల కిరణ్ కుమార్ ,డాక్టర్ వనపర్తి పద్మావతి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత బొనగాని యాదగిరి మాట్లాడుతూ... గత రెండున్నర దశాబ్దాల పాటు పత్రికా రంగంలోను, సామాజిక సేవ రంగంలోనూ నేను చేసిన సేవలను గుర్తించిన తెలుగు వెలుగు సాహితీ వేదిక నంది అవార్డును అందజేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఈ అవార్డు నా బాధ్యతలను మరింత పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, తెలుగు వెలుగు సాహితీ వేదిక ముఖ్య అతిథులు, ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత శాంతి కృష్ణ, కార్యనిర్వాహకులు కిరణ్ కుమార్ , నాగరాజు , ఆచార్య పోలోజు రాజ్ కుమార్, పాల్గొన్నారు.

# వల వేస్తుండగా నీట మునిగి మత్స్యకారుడు మృతి

**సైదాపూర్, జూన్ 14 (ప్రజాజ్యోతి)** చెరువులో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఒకరు మృతి చెందిన సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. సైదాపూర్ మండలం, ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గూల్ల శ్రీనివాస్ (45) ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల కథనం ప్రకారం, శ్రీనివాస్ తన సొసైటీ సభ్యులతో కలిసి పంజరేవు, గోడిశాలలోని చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లారు. చేపలు పట్టే క్రమంలో శ్రీనివాస్ వేసిన వల బరువును తట్టుకోలేక ప్రమాదవశాత్తు చెరువులో జారిపడ్డారు. నీటి లోతు ఎక్కువగా ఉండటంతో, బయటకు రాలేక అక్కడికక్కడే మునిగి ప్రాణాలు విడిచారు. తోటి మత్స్యకారులు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ, ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతుని కుమారుడు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. ప్రస్తుతం వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో చెరువులు, కుంటల్లో నీటి మట్టం పెరిగే అవకాశం ఉందని,



మత్స్యకారులు చేపల వేటలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచించారు. ముఖ్యంగా ఈత రాని వారు, లోతైన ప్రాంతాలకు వెళ్లే వారు తగిన రక్షణ పరికరాలను ధరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా నీటిలోకి వెళ్లవద్దని కోరారు.

# చామనపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

## – 38 మందికి కంటి పరీక్షలు -- 13 మందికి ముత్యబిందు గుర్తింపు




**ధర్మారం, జూన్14(ప్రజాజ్యోతి న్యూస్):** ధర్మారం మండలం చామనపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ఆధ్వర్యంలో, లయన్స్ క్లబ్ సౌజన్యంతో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కంటి వైద్య నిపుణుడు డాక్టర్ సంతోష్ కుమార్ పర్యవేక్షించారు. శిబిరంలో మొత్తం 38 మంది గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 13 మందికి ముత్యబిందు సమస్యను గుర్తించారు. వారికి ఉచిత శస్త్రచికిత్సలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రికి రిఫర్ చేశారు. అనంతరం గ్రామ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించినందుకు డాక్టర్ సంతోష్ కుమార్‌ను గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు, రేషన్ డీలర్ అట్ల ప్రేమలత, ఆవుల చందు, సంపత్, సీఏ బందారి ప్రియాంక, కారోబార్ పాలోజీ రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

# కన్నాపూర్ గ్రామ యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.




**శంకరపట్నం, జూన్14( ప్రజాజ్యోతి)** కరింనగర్ జిల్లా శంకరపట్నం మండలంలోకన్నాపూర్ గ్రామంలోస్థానిక యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం గ్రామంలోని యాదవ సంఘ భవనంలో సమాజ పెద్దల సమక్షంలో ఈ ప్రత్యేక సవమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధికి, సామాజిక వర్గ ఐక్యతకు కట్టుబడి ఉండేలా నూతన కమిటీని ఎంపిక చేశారు. నూతన కార్యవర్గ వివరాలు: అధ్యక్షులు: (అడితంకుమార స్వామి ఉపాధ్యక్షులు: చుక్కల రవి ప్రధాన కార్యదర్శి: జక్కుల గట్టయ్యకోశాధికారి: ఆడితం రాజుసమాజ శ్రేయస్సే లక్ష్యం: ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినం యాదవుల ఐక్యతకు ఇది నిదర్శనం పదవులు మనకు కాదు సేవ చేయడానికి గ్రామంలోని యాదవులు ఎప్పుడు ఐక్యంగా ఉంటారు పదవుల కోసం గొడవలు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయం కొత్త కమిటీ సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని ఆశిస్తున్నాం కొత్త కమిటీ సభ్యులను గ్రామస్తులు శాలువతో సన్మానించారు

## 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై... జ్ఞాపకాల సందడిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**రాయికల్, జూన్ 14 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో జడ్‌పీహెచ్‌ఎస్ (బాలుర) పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. పాఠశాల రోజుల్లో గడిపిన మధుర క్షణాలు, విద్యాభ్యాసానికి సంబంధించిన అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత సహాధ్యాయులు, ఉపాధ్యాయులను కలుసుకోవడంతో కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకుంటూ, జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కృషి చేస్తే విజయాలు సాధించవచ్చని సూచించారు. పూర్వ విద్యార్థులు కూడా తమ ప్రస్తుత జీవన ప్రయాణం, ఉద్యోగాలు, వివిధ రంగాల్లో సాధించిన విజయాలను వివరిస్తూ ఒకరినొకరు అభినందించుకున్నారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ సమ్మేళనం పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తూ, స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసింది

## పోలీసుల జాగిలాలతో విస్తృత తనిఖీలు



**కథలాపూర్, జూన్ 14(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని హోటళ్లు, టీ స్టాళ్లు, వాణిజ్య సంస్థలు, జనావాసాలు రాకపోకలు సాగించే ప్రాంతాల్లో కథలాపూర్ ఎస్ఐ రవికిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు జాగిలాల సహాయంతో గంజాయి, మత్తుపదార్థాలు, నిషేధిత డ్రగ్స్, పేలుడు పదార్థాలు తదితర అనుమానాస్పద వస్తువుల కోసం క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రజల భద్రతకు విఘాతం కలిగించే చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు ఎనగందుల లింగం గౌడ్ మృతి

– ప్రజా ఉద్యమాలకు అంకితమైన నాయకుడికి ఘన నివాళులు





**రాయికల్, జూన్14 (ప్రజా జ్యోతి)** రాయికల్ పట్టణానికి చెందిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు ఎనగందుల లింగం గౌడ్ గుండెపోటుతో అకాల మరణం చెందడం పట్ల పట్టణ ప్రజలు, ఉద్యమకారులు, ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. లింగం గౌడ్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు. ఆనాటి ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కమిటీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లడంలో విశేష కృషి చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు అనేక కార్యక్రమాల్లో పాల్గొని ఉద్యమకారుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. వృత్తిరీత్యా ఎల్ఐసీ ఏజెంట్‌గా పనిచేసిన ఆయన, అనేక కుటుంబాలకు జీవన భద్రత కల్పిస్తూ సేవలందించారు. ఆయన సేవాభావం, ప్రజలతో కలిసిమెలిసి ఉండే స్వభావం అందరి మన్ననలు పొందింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కూడా వారి కుటుంబం ప్రజాసేవలో కొనసాగింది. ఆయన సతీమణి రాయికల్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. లింగం గౌడ్ మృతి పట్ల జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్ కుమార్, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతతో పాటు పలువురు తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా నాయకులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. "తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపిన ఎనగందుల లింగం గౌడ్ సేవలు చిరస్మరణీయాలు" అంటూ పలువురు నేతలు నివాళులర్పించారు.

# మూటపెల్లిలో విషాదం.. ఫీల్డ్ అసిస్టెంట్ నాసిర్ తండ్రి మృతిపై ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సంతాపం



**రాయికల్, జూన్ 14 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం మూటపెల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ నాసిర్ తండ్రి షరీఫ్ గుండెపోటుతో మృతిచెందడంతో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా షరీఫ్ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో మూటపెల్లి సర్పంచ్ సంగెం కీర్తన రమేష్, కోల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ అనుపురం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తిరుపతి రాజేశం గౌడ్, నాయకులు ఆరె శ్రీనివాస్, దామోదర్, పవన్ తదితరులు పాల్గొన్నారు. షరీఫ్ మృతిపై గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# తాటిపెల్లిలో విజయవంతంగా ముగిసిన వరి కొనుగోలు ప్రక్రియ




**జగిత్యాల రూరల్, జూన్ 14 (ప్రజాజ్యోతి):** జగిత్యాల రూరల్ మండలం, తాటిపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి కొనుగోలు కేంద్రం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముగిసింది. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల నుండి ధాన్యాన్ని సేకరించేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా, స్థానిక రైతులు తమ పంటను ఈ కేంద్రానికి తరలించి విక్రయించారు. ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కొనుగోలు కేంద్రం సిబ్బంది ధాన్యం తూకం వేయడం నుండి రవాణా వరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అధికారులకు, రైతులకు మహిళా సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగారెడ్డి, ఐకేపీ సిబ్బంది నర్సక్క, సునీత, హారిక, రైతు సంఘం నాయకులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల నయా దందా

- చెప్పేది కొండంత... చేసేది గోరంత!
- విద్యాసంస్థల్లో కనిపించని ఆటస్థలం, లైబ్రరీ, ల్యాబ్‌లు
- బట్టీ చదువులపై శ్రద్ధ... క్రీడలపై అనాసక్తి







కరీంనగర్ బ్యూరో, జూన్14 (ప్రజాజ్యోతి) నగరంతో పాటు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా మండలాల్లో ప్రైవేట్ విద్యా సంస్థల సంఖ్య ఏటా పెరుగుతోంది. నాణ్యమైన విద్య పేరుతో కొత్త కొత్త పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐఐటీ–నీట్ అకాడమీలు పుట్టుకొస్తున్నాయి. అయితే వీటిలో కొన్ని సంస్థలు విద్యా ప్రమాణాలు, భద్రతా నిబంధనలు, మౌలిక వసతులను పక్కనబెట్టి కేవలం వ్యాపార ధోరణితో ముందుకు సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తు కంటే అడ్మిషన్లు, ఫీజుల వసూళ్లపైనే దృష్టి పెడుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

**ఆర్భాటమైన పేర్లు... ఆకర్షణీయమైన ప్రకటనలు**

ఇంటర్నేషనల్ స్కూల్", "గ్లోబల్ అకాడమీ", "ఒలింపియాడ్ క్యాంపస్", "ఐఐటీ ఫౌండేషన్", "మెడికల్ అకాడమీ", "రెసిడెన్షియల్ గురుకుల్" వంటి పేర్లతో విద్యాసంస్థలు తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. నగరంలోని ప్రధాన కూడళ్లలో భారీ హోర్డింగులు, రోడ్ల వెంట ఫ్లెక్సీలు, ఇంటింటికీ బ్రోచర్లు పంపిణీ చేస్తూ ప్రచారం చేస్తున్నారు. ప్రచారంలో చూపిస్తున్న సదుపాయాలు, వాస్తవ పరిస్థితులు ఒకేలా ఉన్నాయా అనే ప్రశ్నకు సమాధానం దొరకడం లేదని పలువురు తల్లిదండ్రులు అంటున్నారు.

**రంగురంగుల బ్రోచర్లలో ప్రపంచ స్థాయి క్యాంపస్‌లు**

అత్యాధునిక భవనాలు, డిజిటల్ క్లాస్‌రూములు, విశాలమైన ఆటస్థలాలు, సైన్స్ ల్యాబ్‌లు, కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీలు ఉన్నట్లు బ్రోచర్లలో ప్రచారం చేస్తున్నారు. కానీ వాస్తవంగా కొన్ని విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు కూడా లేవని ఆరోపణలు ఉన్నాయి.

కొన్ని చోట్ల ఒకే భవనాన్ని వివిధ కోణాల్లో ఫోటోలు తీసి పెద్ద క్యాంపస్‌లా చూపిస్తున్నారని, మరికొన్ని చోట్ల ఇతర ప్రాంతాల చిత్రాలను ప్రచారానికి వినియోగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

**అర్హతలేని ఉపాధ్యాయులతో బోధన**

విద్యా ప్రమాణాలను నిర్ణయించేది ఉపాధ్యాయుల నాణ్యత. అయితే ఖర్చులు తగ్గించుకోవడానికి కొన్ని సంస్థలు తక్కువ వేతనాలతో అనుభవం లేని, తగిన అర్హతలు లేని ఉపాధ్యాయులను నియమిస్తున్నట్లు సమాచారం. ఉపాధ్యాయుల నియామకాల్లో పారదర్శకత లేకపోవడం, తరచూ సిబ్బంది మార్పులు జరగడం వల్ల విద్యార్థుల చదువుపై ప్రభావం పడుతోందని విద్యా నిపుణులు చెబుతున్నారు.

**కిక్కిరిసిన క్లాస్‌రూములు... ఊపిరాడని పరిస్థితులు**

విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఒక్కో తరగతి గదిలో నిర్దిష్ట సంఖ్యలోనే విద్యార్థులు ఉండాలి. కానీ కొన్ని విద్యాసంస్థల్లో ఒకే గదిలో 40 నుంచి 50 మంది వరకు విద్యార్థులను కూర్చోబెడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో వ్యక్తిగత శ్రద్ధ తగ్గిపోవడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థుల భద్రతకూ ముప్పు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఫైర్ సేఫ్టీ నిబంధనలకు పాతర**

ఇటీవల దేశవ్యాప్తంగా పాఠశాలలు, కోచింగ్ సెంటర్లలో జరిగిన అగ్నిప్రమాదాల నేపథ్యంలో ఫైర్ సేఫ్టీ అంశం కీలకంగా మారింది. అయినప్పటికీ కొన్ని విద్యాసంస్థల్లో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు లేకపోవడం, ఉన్నా పనిచేయని స్థితిలో ఉండడం, అత్యవసర నిష్క్రమణ మార్గాలు లేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు.

**ఆటస్థలాలు కనిపించవు... విద్యార్థులకు ఆటలు దూరం**

చదువు.. చదువు.. చదువు" అనే నినాదంతో విద్యార్థులను ఉదయం నుంచి రాత్రి వరకు తరగతి గదులకే పరిమితం చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. చాలా విద్యాసంస్థల్లో సరైన ఆటస్థలాలు లేకపోవడం వల్ల విద్యార్థులు శారీరక వ్యాయామం, క్రీడలకు దూరమవుతున్నారు. (

**అనుమతులు లేకుండానే కొత్త బ్రాంచులు**

కొన్ని ప్రముఖ విద్యాసంస్థల పేర్లతో కొత్త బ్రాంచులు ఏర్పాటు చేసి అడ్మిషన్లు తీసుకుంటున్నప్పటికీ, వాటికి సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా లేదా అనే అంశంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన క్యాంపస్‌కు వచ్చిన గుర్తింపును చూపిస్తూ ఇతర ప్రాంతాల్లో శాఖలు ఏర్పాటు చేయడం వల్ల తల్లిదండ్రులు మోసపోయే ప్రమాదం ఉందని అంటున్నారు. ట్యూషన్ ఫీజుతో పాటు అడ్మిషన్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫండ్, యాక్టివిటీ ఫీజు, డిజిటల్ క్లాస్ ఫీజు, ట్రాన్స్‌పోర్ట్ ఫీజు, మెటీరియల్ ఛార్జీలు వంటి పేర్లతో భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల ఫీజులకు జీఎస్టీ బిల్లులు ఇవ్వకపోవడం, నగదు రూపంలోనే చెల్లింపులు తీసుకోవడం వంటి ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**ర్యాంకుల ప్రచారంలో నిజమెంత?**

ఫలితాల సమయంలో కొందరు విద్యార్థుల విజయాలను మాత్రమే ప్రచారం చేస్తూ, మొత్తం ఫలితాలపై స్పష్టత ఇవ్వడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఒక విద్యార్థి వివిధ కోర్సుల్లో సాధించిన ఫలితాలను పదేపదే ప్రచారం చేసి, సంస్థకు వందలాది ర్యాంకులు వచ్చినట్లు చూపించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.

**మొద్దు నిద్రలో విద్యాశాఖ, ఫైర్ శాఖ?**

జిల్లాలో వందల సంఖ్యలో ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నప్పటికీ, వాటిపై క్రమం తప్పకుండా తనిఖీలు జరుగుతున్నాయా అనే ప్రశ్న తలెత్తుతోంది. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న విద్యా రంగంలో నిబంధనల ఉల్లంఘనలను ఉపేక్షించరాదు. ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా కాకుండా సామాజిక బాధ్యతగా చూడాల్సిన అవసరం ఉంది. జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, ఉపాధ్యాయుల అర్హతలు, ఫీజుల వ్యవస్థను సమీక్షిస్తేనే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని విద్యావేత్తలు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. విద్యాశాఖ, ఫైర్ శాఖ సమన్వయంతో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అనారోగ్య బాధితులను పరామర్శించి, మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పిన తాటిపర్తి జీవన్ రెడ్డి





రాయికల్, జూన్ 14 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలంలోని పలు గ్రామాలలో అనారోగ్యంతో బాధ పడుతున్న వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న మాజీ మంత్రి, భారత రాష్ట్రసమితి పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు. అలాగే ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను కలుసుకుని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం రాయికల్ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షురాలు ఉదయ శ్రీ భర్త, సీనియర్ నాయకుడు లింగం గౌడ్ పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ సేవలను స్మరించుకుంటూ, ఆయన మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, యువ జన నాయకుడు తాటిపర్తి సీకే రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శ



బీర్‌పూర్, జూన్ 14 (ప్రజా జ్యోతి): బీర్‌పూర్ మండలంలో ఇటీవల పలువురు మరణించిన బాధిత కుటుంబాలను మరియు రోడ్డు ప్రమాదంలో గాయపడిన స్థానిక నాయకులను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. మండల కేంద్రంలో ఆత్మహత్యకు గురై మరణించిన మామిడిపల్లి రిషిక్ కుటుంబ సభ్యులకు ఆయన తన గాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం తుంగురు గ్రామానికి చెందిన దన్నపూనేని నర్సింగ రావు భార్య సుజన మరణవార్త తెలుసుకుని, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో గాయపడి కోలుకుంటున్న కొల్వాయి గ్రామ నాయకులు రామకిష్టు గంగాధర్, మరియు తాళ్ళ ధర్మారం మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డిలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ పరామర్శల కార్యక్రమంలో కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు, పీఏసీఎస్ ఛైర్మన్ నవీన్ రావు, సర్పంచులు రాజగోపాల్, హరీష్, రంగు లక్ష్మణ్, లక్ష్మణ్, మరియు స్థానిక నాయకులు యేసుదాసు, రామచంద్రం గౌడ్, శీలం రమేష్, రామకృష్ణ, సతీష్, బానుక సతీష్ తదితరులు పాల్గొన్నారు.